జర్నలిస్ట్ నిఘా

కలం.. మా బలం..

165 కాకినాడ బుధవారం 14 మార్చి 2018

# జెఎన్‌టియుకెలో జాతీయస్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సదస్సు



కరప(నిఘా విలేకరి): కాకినాడలోని జెఎన్‌టియుకెలో మంగళవారం సెనేట్ హాలు నందు ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో 'క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ సైబర్ సెక్యూరిటీ' అను అంశంపై ఒక్కరోజు జాతీయస్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ.వి.ఎస్.ఎస్.కుమార్ విచ్చేయగా, గౌరవ అతిథులుగా ఐఐఎం ఇండోర్ నుంచి ప్రొ.ఎన్ఎంకె.భట్టా, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.జెవిఆర్.మూర్తి వేదికనలంకరించారు. ఈ నేపథ్యంలో ముఖ్యఅతిథి ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్ మాట్లాడుతూ కేవలం అధ్యాపకులు సబ్జెక్ట్‌నే కాకుండా ఆధునిక సాంకేతికతను అందిపచ్చుకునేలా, నూతన పరిశోధానాంశాలపై పట్టు సాధించగలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దితే వారు ప్రపంచీకరణ సవాళ్లను సునాయాసంగా ఎదుర్కొంటారన్నారు. ప్రస్తుత తరుణంలో కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ సాంకేతికతను అధికంగా వినియోగిస్తున్నారని, వీటి ద్వారా సైబర్ నేరాలను అదుపు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. ఐఐఎం ఇండోర్ ప్రొఫెసర్ డా.ఎన్ఎంకె.భట్టా మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ వలన సమాజంలో మారుతున్న అంశాలు, వివిధ రకాల సమస్యలు, వాటి పరిష్కారాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు, ఎంటెక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.